













సీపీఐ(ఎం) మహాసభలో 15 తీర్మానాలు



జిల్లా కమిటీని ప్రకటిస్తున్న చుక్క రాములు..

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు ఆదివారం ఘనంగా ముగిశాయి. రెండ్రోజుల పాటు సాగిన ఈ మహాసభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా చివరి రోజైన ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు మాట్లాడుతూ.. రాబోయే మూడేండ్ల కాలానికి చేపట్టిన ప్రణాళికను ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా ఈ మహాసభలో 15 తీర్మానాలు ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు.

రెండోసారి జిల్లా కార్యదర్శిగా జయరాజ్ ఏకగ్రీవం..

సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా రెండోసారి గొల్లపల్లి జయరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యులుగా బీరం మల్లేశం, కె.రాజయ్య, బి. రాంచందర్, ఎ.మానిక్, జి.సాయిలు, ఎం.నర్సింలు, వి.ప్రవీణ్ కుమార్.. జిల్లా కమిటీ సభ్యులుగా ఎస్.మహిపాల్‌ఎం, యాదగిరి, డి.విద్యాసాగర్, ఎం.రేవంత్ కుమార్, బి.నాగేశ్వర్ రావు, పి.కృష్ణ, ఎన్.లలితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పదిహేను తీర్మానాలు..

1. సింగూర్ మంజీరా నదిజలాలు జిల్లా ప్రజలకు సాగు, తాగుకి ఇవ్వాలి. మంజీరా జలాలు కాలుష్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి.
2. సంగారెడ్డి జిల్లా కేంద్రం వరకు మెట్రోరైల్వేను పొడిగించాలి.
3. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.
4. మహిళలపై వేధింపులు అరికట్టాలి.. రక్షణ కల్పించాలి.
5. గ్రామీణ ఉపాధి హామీ చట్టాని పటిష్టంగా అమలు చేయాలి. పట్టణ ప్రాంతాలకు ఈ పనిని విస్తరింప చేయాలి.
6. దళితులపై దాడులను అరికట్టాలి, దళితుల ఆర్థిక అభివృద్ధికి అంబేద్కర్ అభయస్తం ద్వారా రూ.12 లక్షలు వెంటనే అందించాలి.
7. కాలుష్య కారక పరిశ్రమలపై కఠినచర్యలుతీసుకోవాలి , కాలుష్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలి.
8. అసంఘటితరంగా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి.
9. ప్రయివేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
10. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి, కాంటాక్ట్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలి.
11. జిల్లాలో ధరణిలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు వెంటనే పరిష్కారం చేయాలి. అభివృద్ధి పేరుతో రైతుల భూములు తీసుకోకూడదు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు తీసుకున్న భూమికి పరిహారం ఇవ్వాలి.
12. కౌలురైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలి.
13. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే చేయాలి. రుణమాఫీ విషయంలో రైతుల ఎదుర్కొట్టిన సమస్యలు పరిష్కరించాలి.
14. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి. జిల్లాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి.
15. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

మూసి బాధితులకు గచ్చిబౌలి ఇళ్లు నిర్మించి ఇవ్వండి

సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచన

నవ తెలంగాణ-గజ్వేల్



మూసి పరిహారక బాధితులకు గచ్చిబౌలి వద్ద ఉన్న 500 ఎకరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఆదివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి సీఎం చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. భారతదేశంలో ఇప్పటివరకు ఏ ప్రాజెక్టు నిర్మించినా గజ్వేల్ పట్టణంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ మాదిరిగా ఎక్కడ కూడా నిర్మించలేదని, 675 ఎకరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చామన్నారు. అంతేకాకుండా ఎకరం భూమికి రూ.7.5 లక్షలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. వేముల గట్టు నిర్వాసితులకు 11 లక్షల చిల్లర ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కెసిఆర్ చేపట్టిన ప్రాజెక్టుల్లో నిర్వాసితులకు ఎక్కడ అన్యాయం జరగలేదన్నారు. పెళ్లి కాని వారికి కూడా ప్లాట్లు ఇచ్చామని మిగతా వాటిని కూడా ఇచ్చే ప్రయత్నం చేశామన్నారు. నిర్వాసితులందరికీ 250 గజాల స్థలం ఇచ్చామన్నారు. నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితుల కోసం రెండు వేల కోట్ల రూపాయలను కేసీఆర్ ఖర్చుపెట్టినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దగ్గరకు కావస్తున్నా మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఏమైనా నిధులు కేటాయించారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తునికి బొల్లారంలో కొండపోచమ్మ నిర్వాసితులకు 400 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్కును కట్టించినట్లు ఆయన తెలిపారు. వర్గల్ మండలంలో పరిశ్రమ రాకుండా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని ఆయన ఆవేదన చెందారు. పరిశ్రమలు తీసుకొస్తే యువతకు ఉపాధి రాకుండా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని ఆయన విమర్శించారు. మూసీ నది తీరాన కూల్చిన ఇళ్లకు కేసీఆర్ కట్టించిన ఇల్లు ఇవ్వడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ఇల్లు కట్టిస్తే రేవంత్ రెడ్డి తానే కట్టినట్లు గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మానుకోవాలని ప్రజలకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆయన కోరారు. హైడ్రా పేరుతో ప్రజలను భయానికి గురి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మల్లేశం, పార్టీ అధ్యక్షులు బెండ మధు, పార్టీ సీనియర్ నాయకులు మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి . మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్ తదితరులు ఉన్నారు.

జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం ప్రజాస్వామ్య వ్యతిరేకం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్

నవతెలంగాణ-మెదక్ టౌన్



ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం ప్రజాస్వామిక వ్యతిరేకమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కేవలం కిషన్ భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడంలో ప్రజాస్వామ్యానికే ప్రమాదమని రాజ్యాంగానికి స్ఫూర్తిదాయకం కాదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బీజేపీ జమిలి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం సరికాదన్నారు. నెహ్రూ అంబేద్కర్ లాంటి నేతలు ఉన్నప్పుడే జమిలి ఎన్నికలు జరిగాయన్న వాదనకు పసలేదన్నారు. ఇక్కడ చిన్న ఎన్నికలు కాదు సహజంగా గ్రామంలో యాదృచ్ఛికంగా ఎన్నికలు ఒకేసారి వస్తే వచ్చే ప్రమాదం ఏమి లేదన్నారు. 1951-62 మధ్య జరిగిన ఎన్నికలు అలా వచ్చినవేనన్నారు. కేంద్ర పాలకులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేశారన్నారు. దాని ఫలితంగానే జమిలి ఎన్నికలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. ఆర్టికల్ 356ను రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. గత కాంగ్రెస్ బాటలోనే కేంద్ర బీజేపీ సర్కారు కూడా 356ను అధికారాన్ని దుర్వినియోగం చేయాలని స్తుందన్నారు. యాదృచ్ఛికంగా ఒకేసారి ఎన్నికలు వస్తే శాంతి భద్రతల సమస్యలు, పోలీస్ బలగాల అందుబాటు తగినంత ప్రభుత్వ యంత్రాంగం లాంటి ఆచరణ సమస్యలే తప్ప విధానపరమైన ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఒకేసారి ఎన్నికల కోసం రాజ్యాంగాన్ని సవరిస్తే కొన్ని శాసనసభల కాలం పూర్తికాకుండానే రద్దు చేయాలన్నారు. మరికొన్ని శాసనసభల కాల పరిమితిని పొడిగించాలని, ఈ రెండు అప్రజా స్వామికమేనన్నారు. పొడిగించే బదులు గవర్నర్ లేదా రాష్ట్రపతి పాలన చేయడం మరింత అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం చేయడమేనన్నారు. రాష్ట్ర హక్కులను అధికారాలను తృణీకరించడమేనన్నారు. ఐదేళ్లు పూర్తి కాకుండానే ప్రభుత్వం కూలిపోతే మిగిలిన కాలానికి గవర్నర్ లేదా రాష్ట్రపతి పాలన కూడా అప్రజాస్వామికమేనన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెట్టిందన్నారు. కేంద్రంలో బీజేపీ మతవిద్వేషాలుతో రాజకీయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.మల్లేశం జిల్లా కమిటీ సభ్యులు కే.నాగరాజు, జె సంతోష్, అజయ్, నాగమణి, రాఘవ, యాదమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

- అదుపులోకి 6 మంది.. రూ. 91,270 సీజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



మండలంలోని ఇంద్రేశం గ్రామంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందాలు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.91,270 స్వాధీనం చేసుకోవడంతో పాటు, పేకాటకు వినియోగించిన కార్డ్స్ సీజ్ చేసి పటాన్‌చెరు పోలీసు స్టేషన్ కుతరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడు తూ.. జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘీక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడ లు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అందులో భాగంగానే నమ్మద గిన సమాచారం మేరకు ఈ దాడులు జరిగాయన్నారు.

రైతాంగానికి భరోసానివ్వని రైతు భరోసా పథకం

పట్టణంలో బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న తీరును ఎండగడుతూ పాత మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండు వద్ద రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైతాంగానికి రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ విత్తనాలు రైతులకు అందించామన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి మోసపూరిత 6 గ్యారంటీల పేర్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని ఘాటుగా విమర్శించారు. ఏ ఒక్క పథకాన్ని సంపూర్తిగా అమలు చేయలేక పోయిందని, రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజల ఇళ్లను కూల్చుతూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కళ్యాణ లక్ష్మికి ఇస్తానన్న తులం బంగారం ఇప్పటివరకు ఇవ్వడం లేదని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రస్తావనే లేదన్నారు. ప్రజలందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతూ తప్పుదోవ పట్టిస్తుందని తీవ్రమైన విమర్శలు చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనులు, పథకాలే తెలంగాణ ప్రజలకు గుర్తుండిపోయేలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు సతీష్ చారి, సీనియర్ నాయకులు మన్నె శ్రీనివాస్, మాజీ సర్పంచులు రాజీరెడ్డి, వెంకటరామిరెడ్డి, లంబ రమేష్, నాయకులు కిష్టారెడ్డి, మల్లారెడ్డి, చంద్రారెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి బురాన్, వెంకటేష్ యాదవ్, బాయికాడి ఆంజనేయులు, స్వామి,శ్రీకాంత్, యాసీన్, యాదగిరి, రామస్వామి, రమేష్, దశరథ, బిఆర్ఎస్ కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హరీష్ రావు నిర్లక్ష్యం వల్లనే ఆస్పత్రిలో వైద్య సేవలు లేవు

కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

ఆరోగ్యశాఖ మాజీ మంత్రి హరీష్ రావు నిర్లక్ష్యం వల్లనే గజ్వేల్ మాతా శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు అందడం లేదని గతంలో ఆయన పూర్తిగా వైద్య సిబ్బందిని నియమించకుండా ప్రారంభించినట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. ఆదివారం నర్సారెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దడం భావ్యం కాదన్నారు. వైద్య సిబ్బందిని నియమించకుండా ఎన్నికల ముందు హడావుడిగా ఆసుపత్రి ప్రారంభించి హరీష్ రావు చేతులు దులిపేసుకున్నారని వారు విమర్శించారు. కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండి ఆసుపత్రిని ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు బాధ్యత ఉందని ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యే లేరన్నారు. కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజా సమస్యలు పట్టించుకోవాలని వారు సూచించారు. బీఆర్ఎస్‌లో ఉన్న గ్రూప్ రాజకీయాల వల్ల ప్రజలను మభ్యపెడుతున్నారని వారు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టడం తమ ఉనికిని చాటుకోడమేనన్నారు. సీఎంను విమర్శించే స్థాయి ఆ పార్టీ నాయకులకు లేదని వారు పేర్కొన్నారు. రూ 5 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో బస్టాండ్ ఎందుకు నిర్మించారని కాంట్రాక్టర్ కోసమా అని ప్రశ్నించారు. గజ్వేల్ పట్టణంలో బస్టాండ్‌కు ఎన్నికల ముందు శంకుస్థాపన చేసి కేవలం హరీష్ రావు చేతులు దులిపేసుకున్నారని, అదే సిద్దిపేటలో బస్టాండ్ 6 నెలల్లో పూర్తి చేశారన్నారు. గత ప్రభుత్వం అసమర్థను కాంగ్రెస్‌పై దుమ్మెత్తి పోయడం సభ్యత కాదన్నారు. గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన కేసీఆర్ గజ్వేల్‌కు మూడు సార్లు కూడా రాలేకపోయారన్నారు. ఆసుపత్రిలో 45 మంది వైద్య సిబ్బంది అవసరం ఉండగా ఒక్కరిని కూడా నియమించకుండా ఆసుపత్రిని ప్రారంభించినట్లు వారు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నక్క రాములు, సుఖేందర్ రెడ్డి, యాదయ్య నరసింహారెడ్డి, సుభాష్ చంద్రబోస్, నక్క రేగొండ, లక్ష్మారెడ్డి, మతిన్, అజ్గర్, దప్పు గణేష్, యాదగిరి, గాడి పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-నంగునూరు



ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్వీ నాయకులు అనిల్ రెడ్డి డిమాండ్ చేశారు. వానాకాలానికి రైతు భరోసా లేదంటూ చావు కబురు చల్లగా చెప్పిన మాటలకు రైతులకు అందరికి క్షమాపణ చెప్పాలన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి లేదంటే రైతులందరితో కలిసి ధర్నా లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఘనంగా అలయ్-బలయ్ కార్యక్రమం

నవ తెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్‌లో ఆది వారం బీజేపీ సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యం లో అలయ్ - బలయ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ పార్టీల కు చెందిన, కుల సం ఘాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. వారందరికీ ఆత్మీయ ఆలింగణం చేసుకుంటూ, అలయ్-బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్



నవతెలంగాణ-రాయపోల్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూఢనమ్మకాలు నమ్మరాదని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శనివారం రాత్రి దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో పోలీస్ కనువిప్పు ద్వారా ప్రజలకు సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో తల్లిదండ్రులు పాఠశాల, కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్తగా ఉపయోగించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారని గమనిస్తూ ఉండాలి. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలన్నారు. మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, భార్గవి, రవీందర్ నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపురూప ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2009 - 10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపురూప ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారికి విద్యా బోధనలు చేసిన గురువులను ఆహ్వానించి,శాలువాతో సత్కరించి, మేమెంటో అందించారు. గురువులు చేసినవిద్యా బోధనలు, నేర్పిన విద్యతోనే మేము మంచిగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం కలిగిందని, పూర్వ విద్యార్థులు వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థులు చాలా రోజుల తర్వాత కలుసుకున్న సందర్భంలో తరగతి గదిలో వారి మధ్యన జరిగిన పలు సందర్భాలను, సంఘటనలను గుర్తు చేసుకొని ,ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలు, విద్యార్థులు ఇచ్చిన సంభాషణలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విద్యా బోధన చేసిన గురువులు లలిత,శివకుమార్,లక్ష్మణ్ రెడ్డి, సంజీవ,పరమేశ్వర చారి,మోహన్ రావు, కిష్టయ్య,శేఖర్ రెడ్డి, విద్యార్థినిలు,విద్యార్థులు సోలమన్ రాజు, శ్రీరామ్ ,నరేష్, ఎల్లం ,లక్ష్మణ్, నరేందర్,శేఖర్, శ్రీనివాస్, జె.నరేష్,వి.నరేష్,నవీన్, రాజు,వెంకటేష్, బిట్టు, ఏం.స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి నీటమునిగి యువకుడు మృతి

నవతెలంగాణ-న్యాల్‌కల్



(ఫైల్)

ఈతకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని చాల్కి గ్రామ శివారులో జరిగింది. జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన గోపాల్(18) తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో చాల్కిలోని ఓ అనాథ ఆశ్రమంలో ఉంటున్నాడు. చిన్నపాటి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈనెల 18న చాల్కి శివారులోని కత్వలో ఈతకు వెళ్లగా.. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. ఆదివారం ఉదయం చాల్కి గ్రామస్తులు నీటిపై తేలిన గోపాల్ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెల్సుకున్న హద్నూర్ సీఐ, పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సిద్ధి వినాయక ఆలయంలో సంకట చతుర్థి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ స్వయంభూ సిద్ధి వినాయక ఆలయం సంకట చతుర్థి సందర్భంగా సందర్శకులతో ఆదివారం కిటకిటలాడింది. ఉదయాన్నే వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన ప్రసాదాలు ఏర్పాట్లు చేశారు.

నవంబర్ 2న సదర్ సమ్మేళనం



నవతెలంగాణ-రామచంద్రాపురం

నవంబర్ 2వ తేదీన రామచంద్రాపురం పట్టణంలో సదర్ ఉత్సవం నిర్వహించనున్నట్టు కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. పట్టణంలో సదర్ ఉత్సవ అధ్యక్షులు ఊరెళ్ళ రాజు ఆధ్వర్యంలో ఆదివారం యాదవ కురుమ సంఘం సభ్యుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. ప్రతీయే డు మాదిరిగానే ఈసారి సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్‌లో సదర్ ఉత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించుకునేందుకు కృషి చేస్తానన్నారు. జిహెచ్ఎంసి ద్వారా లైటింగ్, జెనెరేటర్, శానిటేషన్ ఇతర ఏర్పాట్లు కార్పొరేటర్ ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కారికే సత్యనారాయణ, ఐలాపూర్ ఐలేష్, రమేష్ యాదవ్, ఎల్లార్తి మల్లేష్, ఒగ్గు మాణిక్యం,నర్సింహా, రాములు యాదవ్, శ్రీను, సుధాకర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

1980-81 పదో బ్యాచ్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎంఆర్‌హెచ్ఎస్ స్కూల్ 1980-81కి చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 43 ఏండ్ల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉన్నదని.. నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. వారిలో చాలా మంది ఉన్నతమైన వివిద హెూదాల్లో స్థిరప డ్డారు. వారందరూ ఒకే దగ్గర కలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎస్.కన్వెన్షన్ హాల్‌లో భోజనాలు చేసుకొని.. అనంతరం ఉపాధ్యా యులను సన్మానించారు. జహీరాబాద్ పట్టణంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ.. స్వచ్ఛందంగా పట్టణం, తమ పూర్వ పాఠశాలను అభివృద్ధి కొరకు తోడ్పాటు అందించాలని వారందరూ నిర్ణయిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం, మాణిక్ రెడ్డి, డానియల్, రవి చందర్, నాగభూషణం, ఉమాదేవి, శోభారాణి, అనిత, సుజాన్, మయురనిత, లలిత తదితరులు పాల్గొన్నారు.



మిర్జాపూర్ (బి)లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2007-2008 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హెచ్ఎం రాజ్ కువార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగింది. 16 ఏండ్ల తర్వాత 50 మంది విద్యార్థులు 8 మంది ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనంతో ఒకేదగ్గర కలిశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మారుతి రాథోడ్ హాజరై మాట్లాడుతూ.. ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం సంతోషకరమన్నారు. ఇలాగే ప్రతి సంవత్సరం విద్యార్థులు కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. కాగా ఆ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు చేపట్టిన డ్యాన్సులు,స్కాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని శాలువా, పూలమాలతో ఘన ంగా సనా ్మనించారు. పూర్వ ఉపాధ్యాయులు సుగుణ, రాజేశ్వరి, విద్యార్థులు మోహన్ రెడ్డి, దశరథ్ , మహేందర్ రెడ్డి, శివరాజ్, 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పత్తి చేనులో రైతు ప్రదర్శన

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలో గల నర్సాపూర్, కంబాలపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూముల్లో ఆదివారం రాయల్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి భీమ్ సేన రెడ్డి ఆధ్వర్యంలో మైకోటి మల్లారెడ్డి వ్యవసాయ పొలంలో రణధీర్ జెడ్ సి హెచ్-545 బిజి 2 పత్తి రకం విత్తనాలపై ప్రదర్శన కార్యక్రమాన్ని కంపెనీ ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని వివిధ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా సుమారు 1000 ఎకరాల్లో రాయల్ సీడ్ రకం రణదీర్ పత్తి విత్తనాలను రైతులకు అందించి సాగు చేయించడం జరిగిందన్నారు. ముందుగా వ్యవసాయ ప్రదర్శనశాలలో భూ యజమానికి ఎలక్ట్రికల్ స్ప్రే పంపును అందించి శాలువాతో ఘనంగా ఆయనను సత్కరించారు. ప్రదర్శన కార్యక్రమానికి వచ్చిన రైతులకు, డిస్ట్రిబ్యూటర్లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాజేష్, నరేష్, రవీందర్ రెడ్డి, యదయ్య రాయల సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విజయ్ కుమార్, డీలర్స్ రైతులు పాల్గొన్నారు.



త్వరలో ఉమ్మడి మెదక్ జిల్లా ఐఎన్‌టీయూసీ సమావేశాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉమ్మడి మెదక్ జిల్లా ఐఎన్‌టీయూసీ సమావేశాలు త్వరలోనే పటాన్‌చెరులో నిర్వహించనున్నట్టు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొల్యారి నరసింహారెడ్డి అన్నారు. అఖిలభారత ఐఎన్టీయూసీ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డిని నగరంలోని ఐఎన్టీయూసీ నాయకులతో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికుల కొరకు, ఉపాధి హామీ, కాంట్రాక్టు, హమాలీ కార్మికుల హక్కుల కొరకు ఐఎన్‌టీయూసీ పోరాడుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బిజెపి మోడీ ప్రభుత్వంలో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని.. వాటన్నింటిపై సమీక్షిస్తూ త్వరలోనే సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సంజీవరెడ్డిని కలిసిన వారిలో రాష్ట్ర ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, ఏషియన్ పెయింట్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సూర్యకాంత్, భోజరాజు తదితరులు పాల్గొన్నారు.



రాయికోడ్‌లో ఘనంగా బోనాలు

నవతెలంగాణ-రాయికోడ్

హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ సందర్భంగా రాయికోడ్‌లో పురవీధుల గుండా మహిళలు నిండు కలశాలతో బోనాలు ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేదార్నాథ్ పాటిల్, విట్టల్, తుకారం, శివకుమార్, రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఖలీల్‌పూర్‌లో ముగిసిన విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ఖలీల్‌పూర్‌లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ముందుగా పురవీధుల గుండా డప్పు చప్పులతో మహిళలు బోనాలు ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. రైతులకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

రైతు భరోసా వేయాల్సిందే..

- ఈ సీజన్ వేయబోమని మంత్రి చెప్పడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం










నవతెలంగాణ-జహీరాబాద్

రైతుభరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ వర్షాకాలానికి సంబంధించి రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం సిగ్గుచేటన్నారు.

జహీరాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్ మెయిర్‌రోడ్డు వద్ద ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ నాయకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు భరోసాపై మాట మారుస్తున్న ప్రభుత్వానికి ప్రజల నుంచి సమాధానం త్వరలోనే లభిస్తుందన్నారు. అధికారంలోకి రాగానే రూ.7500 రైతుభరోసా కింద ఇస్తామని నాడు చెప్పి.. ఇప్పుడు ఈ వర్షాకాలం రైతుభరోసా మొత్తానికే ఇవ్వట్లేదు అని మంత్రి ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతూ.. కాలయాపన చేయడం సరికాదన్నారు. ఇందిరమ్మ ప్రజాపాలనలో రైతుభరోసా లేదు, వృద్ధులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెంచుతామన్న రూ.4వేలు పెన్షన్ లేదు, ప్రతీ మహిళకు రూ.2,500 ఇస్తావని హామీ అమలు లేదు.. ఇలా పథకాల పేరు చెప్పి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. ఇప్పటికైనా వెంటనే హామీలన్నింటినీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండలాధ్యక్షులు రవీందర్, కోహిర్ మండలాధ్యక్షులు నర్సిం లు, పీఏసీఎస్ చైర్మెన్‌లు స్రవంతి, అరవింద్‌రెడ్డి, మచెందర్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : వర్షాకాల రైతుభరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా జోగిపేట పట్టణంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ వైస్ చైర్మెన్ పి.జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ జే. బాలయ్య, నాయకులు లింగాగౌడ్, డి.వీరభద్రరావు, జగన్ మోహన్ రెడ్డి, వీరేశం, శంకరయ్య, అనిల్ రెడ్డి, బీర్ల శంకర్, అశోక్, ఖజాపాష, ఎండీ.గోరె, శ్రీనివాస్, రఫిక్, కుమారస్వామి, పరిపూర్ణం, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చి.. ప్రజలను మోసం చేసిందన్నారు. రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, వెంటనే రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్, మైనార్టీ అధ్యక్షుడు మౌలానా, మండల నాయకులు నగేష్, బక్కన్న, భాస్కర్, మల్లేశం, మాజీ సర్పంచ్ లు విఠల్,శంకరయ్య, బాగున్నా, గ్రామ అధ్యక్షులు నర్సింలు, మాణయ్య, ఈశ్వరప్ప, సురేష్, అప్సర్, నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బుల్డోజర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి రైతు భరోసా రాక పెన్షన్లు లేక అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హామీలన్నింటినీ అమలు చేయాలన్నారు. జిన్నారం సర్వే నంబర్ ఒకటికి సంబంధించిన రైతులకు వెంటనే 600 గజాలకు సంబంధించిన పొజిషన్ చూపాలని లేదంటే వారిచ్చిన భూములను వెనక్కి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయంలో నేడు వినతి పత్రాన్ని సమర్పిస్తామ న్నారు. రైతు భరోసా ఎగవేత పై స్థానికంగా గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశాచారు. అంతకుముందు బీఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, పటాన్చెరువు కార్పొరేటర్ కుమార్ యాదవ్, ఆదర్శ రెడ్డి, జిన్నారం మాజీ జడ్పిటిసి కొలను బాల్ రెడ్డి, గుమ్మడిదల చిమ్మల గోవర్ధన్ రెడ్డి, సోమిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,అంజయ్య యాదవ్, జిన్నారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

రాయికోడ్ : మండల కేంద్రమైన రాయికోడ్‌లో పురవీధుల గుండా బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చేవెళ్ల విఠల్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు వాగ్దానాలు చేసి రైతులను, ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులకు అందాల్సిన రుణమాఫీ, రైతుబంధు పథకాలు నిర్వీర్యం చేస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తుకారం, బసవరాజ్, అశోక్, రాజు,పవన్ కుమార్, సంగమేశ్వర్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, వీరారెడ్డి, అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి 10 నెలలు కావస్తున్నా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కల్యాణ లక్ష్మిలో లక్షా నూట పదహారు రూపాయలతో పాటు ఇస్తామన్న తులం బంగారం ఊసే లేకుండా పోయిందన్నారు. ప్రజా పాలన పేరిట తీసుకున్న 6 గ్యారంటీల దరఖాస్తులను పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. కాగా 45 నిమిషాల పాటు జహీరాబాద్ అల్లాదుర్గం వెళ్లే రహదారిపై నిరసనకారులు బైఠాయించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

సంగారెడ్డి : బీఆర్ఎస్ సంగారెడ్డి మండలాధ్యక్షులు చక్రపాణి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత హామీలతో గద్దెనెక్కి.. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రైతులపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాస్యాస్పదంగా మాట్లాడం సరికాదన్నారు. రైతు భరోసా ఎగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని.. రైతు భరోసా ఇచ్చేంత వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కుమార్, సుదర్శన్ రెడ్డి, నరేష్, చందు, గౌస్, సందీప్, ఆశం, నరేష్, సందీప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగోళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో రైతు నిరసన చేపట్టారు. రైతులతో కలసి స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు చెప్పి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. రైతు భరోసా అందని ద్రాక్షలా మారిందని మండిపడ్డారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ యాదమ్మ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీలు సుధాకర్, సంతోష్, రవి, అహ్మద్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, రాములు, కుమార్, సలావుద్దీన్, పెద్ద గొల్ల శ్రీహరి, నవీన్ కుమార్, సగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు

- సమైక్య కృషితో పార్టీని ముందుకు తీసుకెళ్తాం
- కమిటీ తీర్మానాలను తూ.చా తప్పకుండా అమలు చేసేయడానికి కృషి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్



నవతెలంగాణ-జహీరాబాద్

సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా తనను రెండోసారి ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికీ గొల్లపల్లి జయరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వార్డుల నుంచి జిల్లా స్థాయి వరకు అభివృద్ధి చేసి ఎర్రజెండాను రెపరెపలాడిస్తానన్నారు. జిల్లా మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలన్నింటిని తూ.చా తప్పకుండా అమలు పరుస్తామన్నారు. జిల్లాలో ఉత్పన్నమవుతున్న నూతన సమస్యలను ఎలా పరిష్కరించాలని ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు నిర్ణయాలు తీసుకొని సమరశీల పోరాటాల నిర్వహిస్తామన్నారు. సమరశీల పోరాటాలే తమ లక్ష్యమని.. వాటిని నెరవేర్చేందుకు పార్టీ అనుబంధ సంఘాల వారందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ఎవరికి ఎప్పుడు ఏ సమస్యలు వచ్చినా తాను అందుబాటులో ఉండి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

వట్‌పల్లి స్టేషన్‌కు ఎస్సై నియామకమెప్పుడో?

- నెలరోజులుగా ఖాళీగానే కుర్చీ..
- రైటర్ కూడా లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో రెగ్యులర్ ఎస్ఐ లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌ఛార్జి ఎస్ఐ.. ఇటీవలే ఎస్ఐ ట్రైనింగ్ వెళ్లిపోవడంతో నెల రోజుల నుంచి ఎస్ఐ కుర్చీ ఖాళీగా ఉంటున్నది. దాంతో వివిధ కేసులు, పలు ధృవపత్రాల నిమిత్తం పోలీస్ స్టేషన్ నుండి ధ్రువపత్రాల వెరిఫికేషన్‌కు వచ్చే వారు నానా అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా రైటర్ కూడా లేకపోవడంతో అత్యవసరమైన పనులు చేజారిపోతున్నాయని వెరిఫికేషన్ కోసం ధృవపత్రాల నిమిత్తం తిరుగుతున్న వ్యక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇన్చార్జి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న విట్టల్.. ఎస్సై ట్రైనింగ్ కోసం వెళ్లిపోవడంతో మిగతా సిబ్బందికి అదనపు బాధ్యతలతో ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి.. రెగ్యులర్ ఎస్ఐని, రైటర్‌ను నియమించాలని కోరుతున్నారు.

గురుకులం విద్యార్థులకు వస్తువుల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల విద్యార్థులకు ఇస్మాయిల్‌ఖాన్ పెట్‌కు చెందిన కీర్తిశేషులు మధు జ్ఞాపకార్థంగా తల్లిదండ్రులు లక్ష్మి, నర్సింలు వాటర్ బాటిల్లు, బిస్కెట్లను ఆదివారం పంపిణీ చేశారు. గతంలో ఆక్సిడెంట్‌లో మధు మరణించగా జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్ నారాయణ, వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇస్మాయిల్ ఖాన్ పెట కమల్, బ్రహ్మం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్లో దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని ప్రభుత్వ బీసీ గర్ల్స్ హాస్టల్‌లో ఆదివారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని అలాగే పేరెంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సౌకర్యాలు హాస్టల్ విద్యార్థులకు సక్రమంగా చేరాలన్నారు. చలికాలంలో విద్యార్థులు అవస్థలు పడకుండా ప్రభుత్వం దుప్పట్లను సరఫరా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్ లక్ష్మినాయకులు ధనసిరి ప్రకాష్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మొగ్దుంపల్లిలో తాగునీటి ఎద్దడి..



- మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజల అవస్థలు
- కొన్ని నెలలుగా ఇదే దుస్థితి
- బోరుబావుల నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాం
- గ్రామస్తుల ఆవేదన

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మొగ్దుంపల్లి గ్రామంలో ప్రజలు తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు వాపోతున్నారు. మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో.. దూర ప్రాంతాలకు వెళ్లి నీళ్ల తెచ్చుకుని దాహార్తిని తీర్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి, గ్రామ స్పెషల్ ఆఫీసర్‌కు విన్నపించినా.. పట్టించుకోవడం ఆరోపిస్తున్నారు. అధికారులు మొక్కుబడిగా నీటిని సరఫరా చేసినప్పటికీ అవి సరిపోడం లేదన్నారు. బోరుబావి ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్లని బతిమాలి నీళ్ల తెచ్చుకునే దుస్థితి వచ్చిందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. గ్రామంలోని నీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలని మాజీ సర్పంచ్ అశోక్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశాడు. సర్పంచ్‌గా ఉన్నప్పుడు తానే స్వయంగా వాటర్ వాల్స్ తిప్పుతూ.. ప్రజలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకునేవాడిని అని గుర్తు చేశారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.




నీటి ఎద్దడి వాస్తవమే..

- నర్సిములు, గ్రామ కార్యదర్శి

మొగ్దుంపల్లి గ్రామంలో మంచి నీటి ఎద్దడి వాస్తవమే. నేను ఈ గ్రామంలో ఇటీవలే విధులు చేపట్టాను. గ్రామంలో కొంతమంది ప్రజలు మిషన్ భగీరథ నీటిని వృథాగా వదిలేస్తున్నారు. దాంతో అందరికీ భగీరథ నీళ్ల అందడం లేదు. ఎన్నిసార్లు ప్రజలకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. అలాగే గ్రామంలో ఒక్క మంచి నీటి బోరు బావి కూడా లేదు. దాంతో నీటి సమ స్య వస్తున్నది. మిషన్ భగీరథ నీరు కంకోల్ నుంచి మొగ్దుంపల్లికి రావాలంటే కంకోల్‌లో వాల్ సరిగా ఓపెన్ చేయకపోవడంతో నీటి సరఫరాలో జాప్యం జరుగుతున్నది. గ్రామంలో కొన్ని వైపు వెళ్లే పైపులైన్‌ల వద్ద గేటు వాల్ నిర్మించాలి. అలా బిగిస్తే ప్రతి ఇంటికి నీటి సరఫరా అయ్యే విధంగా చూడవచ్చు. కానీ గ్రామ పంచాయతీలో నిధులు లేక ఏం చేయాలో అర్థం కావట్లేదు.

పరిష్కారం అయ్యేలా చూస్తాం

-అందాలమ్మ, ఎంపీఓ, గ్రామ స్పెషల్ ఆఫీసర్

మొగ్దుంపల్లికి స్పెషల్ ఆఫీసర్‌గా ఈ మధ్యలోనే ఆర్డర్ వచ్చింది. గ్రామ కార్యదర్శితో మాట్లాడి నీటి సమస్య గురించి తెలుసుకుని పరిష్కరిస్తాం.

రైతుబరోసా ఇచ్చేదాకా ఉద్యమం చేస్తాం

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-రామాయంపేట

రైతులకు రైతు భరోసా ఇచ్చేదాకా ఉద్యమం కొనసాగిస్తామని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు బంధు విషయంలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణంలోని మెదక్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బెజవాడ నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి మెదక్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్ చౌరస్తా వద్ద తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, టీఆర్ఎస్ నాయకులు అందే కొండల్ రెడ్డి, నర్సారెడ్డి, బోయిని స్వామి, ఉమామహేశ్వర్, సుభాష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో ట్రైనీ కలెక్టర్ల, ఐపీఎస్‌ల క్షేత్రస్థాయి పర్యటన

- అక్టోబర్ 21 నుంచి 23 వరకు పర్యటన చేయనున్న ట్రైనీ కలెక్టర్లు, ఐపీఎస్‌లు
- తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రి



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్, ఐఈఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు అక్టోబర్ 21 నుంచి 23వ తేది వరకు క్షేత్రస్థాయి పర్యటన చేయనున్నారని ఎంపీడీవో శేషాద్రి తెలిపారు. ఈ పర్యటనలో మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు ఏఎన్ఎం, పీహెచ్‌సీ డాక్టర్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఏఈపీఆర్, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏవో అగ్రికల్చర్, ఎంఈ, ఏపీఎం ఐకేపీ, ఏపీఓ ఎంజీఎన్ఆర్ఇజీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా హాజరుకావాలన్నారు. అధికారులు పూర్తి వివరాలు, సమాచారంతో హాజరుకావాలన్నారు. ట్రైనీ కలెక్టర్ల క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శి అరుణను ఎంపీడీవో శేషాద్రి ఆదేశించారు.

రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు

- రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు
- జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి





నవతెలంగాగణ-మెదక్

రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వదిలేది లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రం రాందాస్ చౌరస్తాలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బీఆర్ ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా చేశారు. ఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే.. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం.. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్టీ వర్కింగ్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. ఈ వాన కాలం పంటకి రైతు భరోసా కింద ఎకరానికి 7500 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలలోఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తోందన్నారు. ఎకరానికి 7,500 రైతులకు పెట్టుబడి సాయంకింద ఇవ్వకుండా రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు ఉసురు తప్పదన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం చెబుతారని కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. వానాకాలం పంట సీజన్‌కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందన్నారు. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారన్నారు. రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదన్నారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు చేస్తూ అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేస్తున్నారన్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి. జగపతి, తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల.ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్ కె శ్రీనివాస్, విశ్వం, సుంకయ్య మాజీ కౌన్సిలర్లు చంద్రకళ, సలాం, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి,కిష్టయ్య, లక్ష్మి నారాయణ, కిషన్, గౌస్, శ్రీకాంత్,రవి, పాపయ్య, మోహన్, జగదీష్, కృష్ణ, అమీర్, నరేందర్ రెడ్డి, ఇస్మాయిల్, ఫాజిల్,సంజీవ రెడ్డి, సాప. సాయిలు, ప్రభు, లింగం,మధు, పవన్, రాములు, రంజిత్,కిరణ్, భువన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు కాంగ్రెస్ ఆగ్రహానికి బలి కాక తప్పదు

- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి బలి కాక తప్పదని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతు భరోసాపై మాట మార్చిన సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దిష్టి బొమ్మలను పాపన్నపేటలో దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు రైతు భరోసాకు ఇవ్వాల్సిన రూ.20వేల కోట్లను ఇవ్వండా, వాటిని రుణ మాఫీ వైపు మళ్లించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోములు జగన్, బాలాగౌడ్, వెంకటేశం, బాబాగౌడ్, కిష్టాగౌడ్, ఆంటోని, మల్లేశంతో పాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ముగింపు



నవతెలంగాణ-నిజాంపేట

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ముగించుకున్న సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని కల్వకుంట గ్రామ రెడ్డి యువజన సంఘం మిత్రుల ఆత్మీయులు కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనందరం కలిసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామానికి ఏఏ అవసరాలు ఉన్నాయో అవి సమకూర్చుకోవాలని రాజకీయాలకతీతంగా కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, పేరు శ్యామ్ రెడ్డి, తమన్నా గారి జైపాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్రెడ్డి, కృష్ణారెడ్డి, కోమల్ల ప్రవీణ్ రెడ్డి, రాజిరెడ్డి, వికాస్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పేరడి నిఖిల్ రెడ్డి, రెడ్డి యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం



నవతెలంగాణ-టేక్మాల్

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పెట్టుబడి సాయం ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప అన్నారు. ఆదివారం టేక్మాల్ చౌరస్తాలో రైతులతో కలిసి బొడ్మెట్పల్లి మెదక్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఇప్పుడు మాట మారుస్తున్నారని దుయ్యబట్టారు. రైతులందరూ వ్యవసాయం మాని రోడ్లపైకి వస్తే ఆ ఉద్యమం ఎట్లా ఉంటుందో చూస్తారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కావని గుర్తు చేశారు. ఉద్యమము చేసి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణను తెచ్చుకున్నామన్నారు. ఇప్పుడు రైతు భరోసా ఇవ్వకుంటే, రేవంత్ రెడ్డిని గద్దె దించే వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్దన్న, నాయకులు చింతా రవి, భాస్కర్, కిష్టయ్య మల్లేశం, ప్రభు రెడ్డి, తదితరులు ఉన్నారు.

స్కూటీ నడిపి సందడి చేసిన మాజీ ఎమ్మెల్యే

- పట్టణంలోని హీరో ద్విచక్ర వాహన మేళా ప్రారంభం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

స్కూటర్స్ నడపడం అంటే చిన్నప్పటి నుంచి తనకు ఎంతో ఇష్టమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో న్యూ వాసు మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హీరో ద్విచక్ర వాహన మేళాను టెస్ట్ డ్రైవ్ ను ప్రారంభించారు. స్కూటీ నడిపి సందడి చేశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రతి బైక్ పై రూ. 10 వేలు తగ్గించిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బండ నరేందర్, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి, తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, కౌన్సిలర్లు జయరాజ్, సుంకయ్య, నాయకులు సాదిక్ అలీ, మధు, సాప సాయిలు, మోహన్ రాథోడ్, శ్రీనివాస్, సాయ గౌడ్, బిక్షపతి రెడ్డి, ప్రభాకర్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా రాజు



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి మండలాధ్యక్షుడిగా మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన రాంగోని రాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకైనట్టు జిల్లా అధ్యక్షుడు సాయితేజ గౌడ్ తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మండల గౌడ సంఘ నాయకులకు, దాచారం కుల సంఘానికి రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుమూల మలుపులతో ముప్పు

- మండలంలో ఏ రోడ్డు చూసినా మూలమలుపులతో కూడినవే
- అధికారులు వెంటనే పొదలను తొలగించాలి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా మూలమలుపులతో కూడినవని మూల మలుపు రోడ్లతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మండలంలోని ప్రజలు పలువురు ఆరోపిస్తున్నారు. నందిగామ గ్రామం నుంచి బచ్చు రాజు పల్లి వెళ్లే మార్గంలో రోడ్డు పూర్తిగా గుంతలమయంతో మూల మలుపులతో కూడుకొని ఉన్నదని పలువురు వాపోయారు. మండల కేంద్రం నుంచి జెడ్ చెరువు తండా మీదుగా బచ్చు రాజు పల్లి వెళ్లే రోడ్డు అనేక మూలమలుపులతో కూడుకొని ఉన్నది. అదేవిధంగా నిజాంపేట నుంచి రజాక్ పల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా మూలమలుపులతో కూడుకొని ఉన్నదని అధికారులకు కూడా చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని పలువురు వాపోయారు. ఆటోలు, కార్లు, బైకులు, ఎదురుగా వస్తు కంటికి కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ముళ్ళ పొదలను తొలగించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

మూలమలుపుల వద్ద సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలి

మండల కేంద్రం నుంచి పలు గ్రామాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని బచ్చు రాజు పల్లి రోడ్డు, రజాక్ పల్లి రోడ్డు, మూలమల్పులతో కూడుకొని ఉన్నది. ఆటోలు కార్లు ట్రాక్టర్లు రద్దీగా తిరగడంతో అనేక ప్రమాదాలకు గురవుతున్నారు ప్రాణాలు గాల్లో కలిసిపోతు న్నాయి. రోడ్డుకు ఇరుపక్కల బావులు ఉన్నందున ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందో చెప్పలేం. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించు కోవడంలేదని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మూల మలుపుల వద్ద ముళ్ళ పొదలను తొలగించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి



బచ్చు రాజు పల్లి నివాసి రమావత్ కిషన్

జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం ప్రజాస్వామ్య వ్యతిరేకం



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం ప్రజాస్వామిక వ్యతిరేకమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కేవలం కిషన్ భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో జెమిలి ఎన్నికలు నిర్వహించడంలో ప్రజాస్వామ్యానికే ప్రమాదం అని రాజ్యాంగానికి స్ఫూర్తిదాయకం కాదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బీజేపీ జెమిలి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం సరికాదన్నారు. నెహ్రూ అంబేద్కర్ లాంటి నేతలు ఉన్నప్పుడే జమిలి ఎన్నికలు జరిగాయి, అన్న వాదనకు పసలేదన్నారు. ఇక్కడ చిన్న ఎన్నికలు కాదు సహజ గ్రామంలో యాదృచ్ఛికంగా ఎన్నికలు ఒకేసారి వస్తే వచ్చే ప్రమాదం ఏమి లేదు1951-62 మధ్య జరిగిన ఎన్నికలు అట్లా జరిగినవే అన్నారు. కేంద్ర పాలకులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేశారు, దాని ఫలితంగానే జెమిలి ఎన్నికలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. ఆర్టికల్ 356ను రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు గత కాంగ్రెస్ బాటలోనే కేంద్ర బీజేపీ సర్కారు కూడా 356ను అధికారాన్ని దుర్వినియోగం చేయడం చూస్తూనే ఉందన్నారు. యాదృచ్ఛికంగా ఒకేసారి ఎన్నికలు వస్తే శాంతి భద్రతల సమస్యలు, పోలీస్ బలగాల అందుబాటు తగినంత ప్రభుత్వ యంత్రాంగం లాంటి ఆచరణ సమస్యలే తప్ప విధానపరమైన ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఒకేసారి ఎన్నికల కోసం రాజ్యాంగాన్ని సవరించడం చట్టం చేయడమే ప్రమాదం ఉందని, రాజ్యాంగాన్ని సవరిస్తే జమిలి ఎన్నికల కోసం కొన్ని శాసనసభల కాలం పూర్తికాకుండానే రద్దు చేయాలన్నారు. మరికొన్ని శాసనసభలో కాల పరిమితిని పొడిగించాలని, ఈ రెండు అప్రజా స్వామికమే అన్నారు. పొడిగించే బదులు గవర్నర్ లేదా రాష్ట్రపతి పాలన చేయడం మరింత అప్రజా స్వామికం అన్నారు. రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం చేయడమే అన్నారు. రాష్ట్ర హక్కులను అధికారాలను తృణీకరించడమే అన్నారు. ఐదేళ్ల పూర్తి కాకుండానే ప్రభుత్వం కూలిపోతే మిగిలిన కాలానికి గవర్నర్ లేదా రాష్ట్రపతి పాలన కూడా అప్రజాస్వామికమే అని అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్క ఉత్పత్తి సంస్థలు కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెట్టిందన్నారు. కేంద్రంలో బీజేపీ మతవిద్వేషాలుతో రాజకీయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.మల్లేశం జిల్లా కమిటీ సభ్యులు కే.నాగరాజు, జె సంతోష్, అజయ్, నాగమణి, రాఘవ, యాదమ్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

రుణ మాఫీ మోసం చాలదా, రైతు భరోసా లోనూ చేస్తారా



నవతెలంగాణ-నార్సింగి

ఎన్నికల్లో హామీల వర్షం కురిపించిన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు నేడు మోసం చేసారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు మండిపడ్డారు. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆదివారం ఉదయం నార్సింగి పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాబు, మాజీ ఎంపీపీ సబితా రవీందర్, తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. ఈ వానా కాలం పంటకు రైతు భరోసా కింద ఎకరానికి 7.5 వెలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీపతి రావు, గోండా స్వామి, పార్టీ నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, యూత్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ యోగి, గ్రామ పార్టీ అధ్యక్షులు లాలం, భాషా నాయక్, అబ్దుల్ వహీద్, పీఏసీఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్, తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, అంబరీష్ , మైనారిటీ నాయకుడు ముజీబ్, పార్టీ నాయకులు వెంకటేష్, ఓం ప్రకాష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కాంటారెడ్డి తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్మును టీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఓపెన్ జిమ్ నిర్వాహకులు ఆరోగ్యమే మహాభాగ్యం సభ్యులు ఓపెన్ జిమ్ కోసం విరాళాలు ఇచ్చిన వారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఓపెన్ జిమ్ ప్రాంగణంలో గట్క, రాగి అంబలి, పెసర మొలకలు, చిరుధాన్యాలను అక్కడికి వచ్చిన వారికి అందజేశారు. కంటరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వాకింగ్ ఓపెన్ జిమ్ లాంటివి చేసినట్లయితే మనుషులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా లేకుంటే ఎంత డబ్బు ఉన్నా ఏమి లాభం లేదన్నారు. గ్రామానికి చెందిన చెరివిరాల శ్రీనివాసు, అతని భార్య మరణించినందున వారి ఇద్దరి కూతుర్లు అనాధలుగా మిగిలినందున వారి కుటుంబానికి తన వంతు సహకారంగా పదివేల రూపాయలు అందజేస్తున్నానన్నారు. ఓపెన్ జిమ్ ప్రాంగణంలో బోరు వేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జీడి తిరుపతి గౌడ్, గుడ్ల శ్రీకాంత్, జి పి స్వామి, బట్ట మహేష్, శెనగపల్లి తిరుపతి, వినయ్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, అందే కొండల్ రెడ్డి, బాపురెడ్డి, చింతల స్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, రెడ్డి శెట్టి రవీందర్, నాయిని లక్ష్మణ్, భూమా గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామంలో మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు లింగయ్య కుటుంబానికి తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ యూనియన్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి మృతుని కుటుంబానికి రూ.4000లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి బెజుగామ స్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులందరికీ జీతాలు పెంచాలని కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ప్రతి నెల సబ్బులు ఇవ్వాలని గుర్తింపు కార్డులు డ్రెస్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింలు యాదగిరి స్వామి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

- గ్రూప్ వన్ అభ్యర్థులపై పోలీసుల లాఠీచార్జి అప్రజాస్వామికచర్య
- గ్రూప్స్ అభ్యర్థులకు న్యాయం చేయాలి
- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రూప్స్ అభ్యర్థులకు జీవో నెంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇంత వరకు గ్రూప్ వన్ ఎగ్జామ్ నిర్వహించకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్ రెండు సార్లు క్యాన్సల్ అవ్వడం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిబద్ధత ఏంటో అద్దం పడుతుందని విమర్శించారు. ఓవైపు ఏళ్ల తరబడి లైబ్రరీలో రేయింబవళ్లు కష్టపడుతూ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని చదువుతున్న యువత నిరుద్యోగులు కోట్ల ఆశలతో కోరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లందరినోల్లలో జీవో నెంబర్ 29తో మట్టి కొట్టిందన్నారు. అలాగే జీవో 29 రద్దు చేయాలని హైదరాబాద్ అశోక్ నగర్‌లో నిరుద్యోగుల ప్రదర్శన ర్యాలీపై విచక్షణ రహితంగా పోలీసుల లాటి చార్జ్ ప్రజాస్వామికమన్నారు. దీంతో ప్రజా పాలనపై తెలంగాణ యువతకు కళ్ళు తెరుసుకున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని జీవో నెంబర్ 29ని రద్దు చేసి పాత పద్ధతిలో కేటగిరి అభ్యర్థులకు రిజర్వుడు సీట్లుగా అలాగే ఓపెన్ క్యాటగిరి సీట్లను అందరికీ ఒకే విధంగా ఓపెన్‌గా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, అజయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుబరోసా ఇచ్చేదాకా ఉద్యమం చేస్తాం

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-రామాయంపేట

రైతులకు రైతు భరోసా ఇచ్చేదాకా ఉద్యమం కొనసాగిస్తామని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంటారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు బంధు విషయంలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణంలోని మెదక్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బెజవాడ నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి మెదక్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్ చౌరస్తా వద్ద తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు అందే కొండల్ రెడ్డి, నర్సారెడ్డి, బోయిని స్వామి, ఉమామహేశ్వర్, సుభాష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తిని చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలింపు



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వనదుర్గామాత ఆలయం వద్ద హరితా హోటల్ సమీపంలో సుమారు తెలుపు రంగు చొక్కా, దోతీ ధరించి ఉన్న 65ఏళ్ల వయస్సు ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి నిరసించి లేవలేని స్థితిలో పడి ఉన్నాడు. దీంతో అటుగా వెళ్లిన స్థానికులు ఆదివారం గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం అతన్ని 108లో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఆ వ్యక్తి సంబంధీకులు ఎవరైనా ఉంటే పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఫోన్.నం.87126 57920 ను సంప్రదించాలని సూచించారు.

ప్రమాదవశాత్తు రేకుల ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-పాపన్న పేట

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ రేకుల ఇళ్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోదండం సాయిలు బుడగజంగం కాలనీలో రేకుల ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఓ పని నిమిత్తం ఇంట్లో నుంచి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు అంటుకున్నాయి. బయటకు పొగ వ్యాపించడంతో స్థానికులు ఆర్పే ప్రయత్నం చేశారు.ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. అప్పటికే ఇంట్లో బీరువాలో ఉన్న డబ్బులు, బంగారం, వెండి వస్తువులు, నిత్యావసర సరుకులు, వస్తువులు మంటల్లో కాలిపోయాయి.సుమారు రూ.4లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
సోమవారం | 21 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ఆపద కాలంలో అండగా నిలుస్తాం

- మాజీ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి

నవతెలంగాణ- రాయపోల్

బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆపద కాలంలో అండగా నిలిచి ఆ కుటుంబాలను ఆదుకుంటామని రాయపోల్ తాజా మాజీ జెడ్పీటీసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం టెంకంపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్త మహేష్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం టెంకంపెట్ గ్రామానికి చెందిన యువ కార్యకర్త శేరి మహేష్ అనారోగ్యంతో మృతిచెందడం చాలా బాధాకరం. మహేష్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. మహేష్ మృతితో గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి లోటు ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు ఆపద కాలంలో అండగా నిలుస్తామన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి కిషన్, సూరం నాగులు, నర్సింలు, రమేష్, మైసని రాజు, బాల్ రెడ్డి, రాజా నర్సు, బాలనర్స్, విఠల్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీని విజయవంతం చేయాలి



- సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా టోర్నీ నిర్వహణ
- కాంగ్రెస్ నేత గడ్డం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిద్దిపేట మినీ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించ తలపెట్టామని కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 8న సీఎం జన్మదినం సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఈనెల 22వ తేదీ మంగళవారం నుంచి మినీ స్టేడియంలో ప్రారంభమవుతుందని, స్టేడియం వద్ద తమ సిబ్బంది, అందుబాటులో ఉంటారన్నారు. టోర్నమెంట్లో పాల్గొనే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని సిద్దిపేట నియోజకవర్గంలోని యువత పెద్ద ఎత్తున టోర్నమెంట్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఎస్పీ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని సత్యార్జున గార్డెన్ యందు ఏర్పాటుచేసిన సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం బీఎస్పీ సభ్యత్వ నమోదును ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జీ నిషాని రాజమల్లు, అసెంబ్లీ కమిటీ అధ్యక్షుడు మాతంగి తిరుపతి, మండలాధ్యక్షు సావనపెల్లి రాజు,ప్రధాన కార్యదర్శి మిట్టపెల్లి రామచంద్రం,కార్యకర్తలు హాజరయ్యారు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-చేర్యాల

వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు. వారే చేర్యాల మండలం వేచరేణి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2000-2001 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు.25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అదే పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి వాతావరణం నెలకొంది. నాటి రోజుల్లో తరగతి గది లో జరిగిన మధుర జ్ఞాపకాల గురించి సరదాగా మాట్లాడుకున్నారు.అందరూ కలిసి తమ తమ సెల్ఫోన్లలో ఫోటోలు తీసుకున్నారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవ తెలంగాణ - సిద్దిపేట

33 కెవి నారాయణరావుపేట సబ్‌స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏడిఈ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ నారాయణరావుపేట, లక్ష్మీదేవిపల్లి, ఇబ్రహీంపూర్, కోదండరావుపల్లి, బంజరపల్లి, చింతమడక, మాచాపూర్, అంకంపేట్, సీతారాంపల్లి గ్రామాలకు అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

22న మండల ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల ప్రత్యేక సమావేశం మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22న ఉదయం 11.00 గం.లకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.లక్ష్మప్ప తెలిపారు. నంగునూరు మండలానికి చెందిన అధికారులు, ప్రత్యేక అధికారులు సమయానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

మృతదేహం లభ్యం



- సిద్దిపేట పట్టణవాసిగా గుర్తింపు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారి పక్కన ఆదివారం మృతదేహం లభ్యమైంది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ క్రిషారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని సిద్దిపేట పట్టణంలోని నసీర్ నగర్ చెందిన షాబుద్దీన్(50)గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

పరిస్థితి విషమించి వాహనదారుడు మృతి

నవతెలంగాణ-బెజ్జంకి

కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై పరిస్థితి విషమించి వాహనదారుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని కుమారుడి వివరాల ప్రకారం బింగి స్వామి(42) ఎలక్ట్రీషియన్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 18న తోటపల్లి గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ లోకి తన ద్విచక్ర వాహనంపై వెళున్న క్రమంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. వాహనదారుడికి తీవ్ర గాయాలవ్వడంతో సిద్దిపేట ప్రభుత్వాసపత్రికి తరలించారు. వైద్యులు పరిక్షించి గాంధీ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమచి వాహనదారుడు మృతి చెందాడు. మృతుని కుమారుడు బింగి వంశీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

- వాసవి క్లబ్ గవర్నర్ భానురి నర్సింలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని రామాలయం దేవాలయంలో వాసవి క్లబ్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రెసిడెంట్ జగయ్యగారి శేఖర్ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గో సేవ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం కస్తూరిబా విద్యాలయంలో సుమారు ఐదు వందల మంది విద్యార్థినులకు నోటు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ భానురి నర్సింలు, రీజియన్ చైర్మన్ మహంకాళ శ్రీనివాస్, జోన్ చైర్మన్ తోడుపునూరి కృష్ణవేణి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కొండా శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి యూత్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇటీవల కస్తూరిబా పాఠశాలలో సిడ్ బాల్ తయారీ చాలా గొప్ప కార్యక్రమమని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ యూత్ గజ్వేల్- ప్రజ్ఞాపూర్ ప్రెసిడెంట్ జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్ కుమార్, కోశాధికారి కాపర్తి సంతోష్ కుమార్, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ మర్యాల అనిత, ప్రధాన కార్యదర్శి తెరాల పద్మ, కోశాధికారి మహంకాళి చండిక, జగ్గయ్యగారి లత, సిద్ధి బిక్షపతి, వెంకటేష్, ఉమేష్ ప్రశాంత్, సిద్ధి రామచంద్రం, సత్యనారాయణ, ఉప్పల చంద్రశేఖర్, రామచంద్రం, బుస్స సిద్దేశ్వర్, రమేష్, మర్యాల భద్రయ్య, ఉమేష్,ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పల్లెలకు దూరం ప్రకృతి వనం

- ప్రకృతి వనాలను పర్యవేక్షిస్తున్న పంచాయతీ సిబ్బంది





నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వం ప్రతి పల్లెలో ప్రకృతి వనాన్ని నిర్మించింది. అయితే కేవలం పల్లెల్లో ప్రకృతి వనం ఉండాలనే లక్ష్యంతోనే నిర్మించింది. హరితహారం లో భాగంగానే ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల ద్వారా లేదా ప్రత్యేక నిధుల ద్వారా ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యంగా ప్రభుత్వ భూములు ఉన్నచోట వీటిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామ మధ్యన ఏర్పాటు చేసినట్లయితే ప్రకృతి వనాలు ప్రజలకు కొంత ఉపయోగపడేది. ఉదయం సాయంత్రం కాలక్షేపం చేసుకునేందుకు ప్రకృతి వనాలు ఉపయోగపడేలా ఉండాలి. గత ప్రభుత్వం అలా ఆలోచించకుండా కేవలం గ్రామంలో ఒక వనం ఉండాలని నిర్మించినట్లు తాజా మాజీ సర్పంచులు చెప్తున్నారు. ఇంచుమించు ఐదు గుంటల నుంచి 5 ఎకరాల వరకు కూడా ప్రకృతి వనాలను సిద్దిపేట జిల్లాలో 499 గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. రూ.లక్ష ల నుంచి 5 లక్షల వరకు ప్రకృతి వనాల నిర్మాణానికి గత ప్రభుత్వం ఖర్చు చేసింది. అయితే ఈ వనాల బాధ్యతను గ్రామపంచాయతీకి అప్పగించగా అందులో ఇతర మొక్కలు పెరిగిన తొలగిస్తున్నారు. రకరకాల మొక్కలతో వనాలు ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు ఉపయోగకరంగా ఇవి లేవాలని విమర్శలు ఉన్నాయి. వీటి పర్యవేక్షణ గ్రామ పంచాయతీ కార్మికులు చూస్తుంటారు. చెట్లు ఎండిపోకుండా కొత్త మొక్కలు నాటు విధంగా గ్రామ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది చూస్తున్నారు.

గ్రామంలో ఒక పార్కు ఉండాలని నిర్మించారు



ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఉండాలనేది గత ప్రభుత్వం కేసీఆర్ లక్ష్యం పెట్టుకున్నారు. గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. అందులో అన్ని రకాల మొక్కలను పెంచాలనేది గత ప్రభుత్వం ఉద్దేశం. అయితే ప్రజలు కూడా వెళ్లి అలసట తీర్చుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉందో అక్కడే నిర్మాణం చేపట్టాం. గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎంత దూరం ఉన్నా అక్కడనే నిర్మించారు. వాటి ద్వారా కూడా పండ్లు. ఫలాలు పెరుగుతే వానరులకు కొంత ఉపయోగపడుతుందని కూడా భావించారు

మాజీ మద్దూరి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

భరోసా ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్ గద్దె దిగాలి

- తక్షణమే రైతుల ఖాతాలలో రైతు భరోసా వేయాల్సిందే
- మాజీ సీఎం కేసీఆర్ మాటలు నేడు నిజమయ్యాయి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే గద్దె దిగాలని, ఇచ్చిన హామీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. రైతు భరోసా ప్రస్తుత ఖరీఫ్‌కు ఇవ్వడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటనకు నిరసనగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దివాళా తీసినట్లు రుజువైందని దుయ్యబట్టారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు డిసెంబర్ 9 నాటికి 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ కోసం రూ.30వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. క్యాబినేట్‌లో రూ. 27వేల కోట్లు మంజూరు చేస్తున్నట్లు తీర్మానించి, తీరాచూస్తే కేవలం రూ.17వేల కోట్లు ఇచ్చి రైతులను దగా చేశారని ఘాటుగా విమర్శించారు. డిసెంబర్ 9 తర్వాత రైతు భరోసా ఎకరానికి రూ 9000 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు.. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం రైతులను నట్టేట ముంచడమేనన్నారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇవ్వనందుకు ముక్కునేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చి జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామని నిరుద్యోగులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆసరా ఫించన్, కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం, మహిళలకు రూ.2500 అమలు చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమేనని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని గుర్తు చేశారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందని ఆరోపించారు. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని మండిపడ్డారు. రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందన్నారు. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదన్నారు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదని జోస్యం చెప్పారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారని ఆరోపించారు. మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా అని మండిపడ్డారు. పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారని దుయ్యబట్టారు.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలు రైతు సంఘాల నాయకులు రైతులు అభిమానులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సయ్యద్ రహిమొద్దీన్




నవతెలంగాణ-రాయపోల్

రైతు వ్యతిరేక విధాల అవలంబిస్తూ రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా నిరంకుశ పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కార్ తగిన మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో అమలు కానీ హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి దొంగ అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాళ్ల చెప్పిన హామీలనే అమలు చేయడానికి సాకులు చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.15 వేల ఇస్తామని మోసం చేసిందన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇంకా పూర్తి చేయలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో కెసిఆర్ రైతును రాజును చేస్తే కాంగ్రెస్ పాలనలో రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి అల్లి శేఖర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, సర్పంచ్ చిత్తారిగౌడ్, ఎంపీ టీసి మోహన్ రావు, నవీన్ కుమార్,రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు స్టివన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు రాజేందర్, పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు రవీందర్, సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, అంజయ్య చంద్రమౌళి, నాగరాజు, స్వామి,నరేష్ పాల్గొన్నారు.

స్కోర్ ఎగ్జామ్ పేరుతో దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు

- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కాచం శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక శ్రీ చైతన్య ఐపిఎల్ బ్రాంచ్ సమాజాన్ని దోపిడీ చేయడానికి స్కోర్ ఎగ్జామ్ పేరుతో విద్యార్థుల నుండి రూ 150 చొప్పున వసూలు చేసి, స్కాలర్‌షిప్ ఇస్తామంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కాచం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శ్రీ చైతన్య పాఠశాల వద్ద ఆయన మాట్లాడుతూ ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో స్కోర్ ఎన్రోల్ చేయమంటూ వేధిస్తున్నారనీ, ఎన్రోల్ చేసిన ఇతర పాఠశాలల విద్యార్థులకు 150 రూపాయల చొప్పున తీసు కొని స్కాలర్షిప్ ఇస్తామంటూ తల్లిదండ్రులను, సమాజాన్ని మోసం చేస్తుందనీ, ముఖ్యంగా ఈ స్కోర్ ఎన్రోల్మెంట్ కోసం టీచర్లను పావులుగా వాడుకొని ఎన్రోల్మెంట్ చేయనటువంటి ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు ఉండవని, ఎన్రోల్మెంట్ చేయించినటువంటి విద్యార్థులను వచ్చే సంవత్సరం అడ్మిషన్లుగా మార్చుకోవడానికి ఇది ఒక తంతుగా ఉపయోగిస్తున్నారని అన్నారు. ఆదివారం రోజు ఎగ్జామ్ ఎందుకు నిర్వహిస్తున్నారు, టీచర్లను ఎందుకు పిలిపించుకుంటున్నారు అని అడిగిన తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరం జిల్లా సభ్యులపై దురుసుగా ప్రవర్తించారనీ, మీరు ఎక్కడైనా ఫిర్యాదు చేసుకోండి అని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసుకోండి అని దురుసుగా సమాధానం చెప్పారనీ అన్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులకు చరవాణిలో సంప్రదించగా వారికి ఆ ఎగ్జామ్ నిర్వహించుకునేందుకు ఎలాంటి అనుమతి లేదనీ, ఎగ్జాం వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. కానీ అహంకారంతో యధావిధిగా పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు మహమ్మద్ నవీద్, యాకూబ్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి యాసరేని సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఆపి నిరుద్యోగులను మోసంచేయొద్దు

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య



నవతెలంగాణ-సిద్దిపేట

మాల మాదిగల సమస్యను బూచిగా చూపి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మొత్తం ఉద్యోగ నోటిఫికేషన్లను ఆపి, రాష్ట్రంలోని నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లారని, నిరుద్యోగ యువతపై బారం మోపారని, నోటిఫికేషన్లు ఆపినందుకు నిరుద్యోగ భృతినీ వెంటనే ఇవ్వాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బస్సు యాత్రలో భాగంగా 7వ రోజు సిద్దిపేట చేరుకొని, సిద్దిపేట జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జంజీరపు ఎల్లేష్ అధ్య క్షతన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో ఆదివారం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగ 24న హైదరాబాద్‌లో జరిగే బారి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో-చైర్మన్‌లు తాళ్ళపెల్లి రవి, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపో జు రమేష్, నల్లాల కనకరాజు, చెరుకు రాంచందర్, ఎరమ ల రాములు, కరణం కిషన్, అల్లిబిల్లి నరసింగరావు, గుడ్ మల్ల సత్తయ్య,కోదాటి శ్రీనివాస్, గ్యాదరి వెంకటస్వామి, ఎర్ర పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలి

- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

అలవు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు చరమ గీతం పాడాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధి కారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని, కౌలు రైతులకు, రైతు కూలీలకు సైతం భరోసా అందిస్తామని హామీ ఇచ్చి, నేడు వానాకాలం భరోసాకు మంగళం పాడారన్నారు. రబీ కి సైతం కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాతనే ఇస్తామనడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ ఉంటే ఎకరానికి రూ.10 వేలు అయినా వచ్చేవని నేడు రేవంత్ ను నమ్ముకుంటే వొచ్చే 10 వేలు రాకుండా పోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. డిసెంబరు 9 న రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ 10 నెలలు పూర్తి కావస్తున్నా రుణమాఫీ చేయకపోవడం విడ్డురంగా ఉందన్నారు. నాడు వరి ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్న వడ్లకు ఇస్తామ ని రైతులకు దోఖా చేశాడన్నారు. తెలంగాణ రాగా నే కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఎక్కడో ఉన్న గోదావరి జలాలు తీసుకువచ్చి తెలంగాణ ను కెసిఆర్ సస్య శ్యామలం చేశారన్నారు. 8 గంటల కరెంటు స్థానం లో 24 గంటల కరెంటు, రైతుకు పెట్టుబడి సహా యం కింద రైతు బంధు, రైతుబీమా, చెరువు, కుంటల ప్రక్షాళన చేసి రైతు బాంధవుడిగా నీళ్ల ఇచ్చడన్నారు. కరోనా సమయంలో ఆర్థిక సమ స్యలు ఏర్పడినా సమయానికి రైతు బంధు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సబ్బండ వర్గాలు సమస్యలతో తల్లడిల్లుతంటే వారికిచ్చిన హామీలు పరిష్క రించకుండా మూసీ ప్రక్షాళన పేర రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. ఇప్పటి కైనా ప్రజలకిచ్చిన హామీలు పరిష్కరించకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. వానాకాలం రైతు భరోసా ఇవ్వా లని, రుణమాఫీ 100 శాతం అమలు చేయాలని,ప్రజలకిచ్చిన హామీలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, వెల్పుల స్వామి, సుతారి రమేష్, బక్క కనకయ్య, కంది రాంరెడ్డి, మంగ నర్సింహులు,ఎల్లం, లక్ష్మారెడ్డి, బైరాగౌడ్, అరుణ్ కుమార్, యాదగిరి, రాజయ్య, శివయ్య, శ్రీనివాస్, వెంకట్, బాల్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రమేష్, మధుసుదన్ రెడ్డి, వెంక టయ్య, రమేష్ గౌడ్, సుతారి రాములు, నర్సింహు లు, గణేష్, స్వామి, పులిందర్ రెడ్డి, నరేందర్, జహంగీర్, మోతె రాజయ్యతో పాటు పార్టీ నాయ కులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచుతున్న రేవంత్ సర్కార్



నవ తెలంగాణ-రాయపోల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.15 వేలు రైతు భరోసా, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇలా ఎన్నో అబద్ధపు హామీలను ఎన్నికలలో ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపు మేరకు ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో రైతుల పక్షాన ధర్నా నిర్వహించి సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని హామీనిచ్చి మాట తప్పిందన్నారు. అలాగే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని, ఉచితంగా 24 గంటల కరెంటు, 2 వేల పెన్షన్ 4 వేలు ఇస్తామని ఇలా ఆరు గ్యారెంటీలు అంటూ ఎన్నో అబద్ధపు హామీలను ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వానాకాలం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసాను ప్రభుత్వం ఎగ్గొట్టిందన్నారు. వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి స్వయంగా ప్రకటించడం రైతులను మోసం చేయడమేన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కాంగ్రెస్ పార్టీ కొట్టిందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి లింగాలపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, నాయకులు రంగారెడ్డి, సత్యం,జీవన్ రెడ్డి,రాజిరెడ్డి, బాలనర్స్, నవీన్ గౌడ్, గణేష్, లింగం, రవి, దయాకర్ రెడ్డి, జగపతి రెడ్డి, స్వామి, మురళి, తిరుపతి, మధు, రాజనర్స్, కనకయ్య రఫీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 21 అక్టోబర్ 2024 | www.navatelangana.com

రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించాలి



నవతెలంగాణ-సిద్దిపేట: రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించాలని రంగధాంపల్లి గ్రామస్తులు కోరారు. ఆదివారం రంగధాంపల్లి వద్ద రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులు అడ్డుకుని, ఎన్ హెచ్ 765 డీజీ డీఈఈ కి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ రహదారి 765 లో భాగంగా తమ గ్రామ పరిధిలో బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి హుస్నాబాద్ రోడ్డులో బ్రిడ్జి వరకు అండర్ పాస్ పనులు ప్రారంభించారని, దీంతో తమ ఇండ్లు, వ్యవసాయ భూములు కోల్పోతున్నామన్నారు. గ్రామస్తులందరం వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నామన్నారు. తమ పొట్ట కొట్టకుండా రాజీవ్ రహదారి మీదుగా ఫ్లై ఓవర్ నిర్మించి గ్రామస్తులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫ్లై ఓవర్ నిర్మించే వరకు నిర్మాణాలు కూల్చవద్దని, పనులను నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ నాగిరెడ్డి, వంగ తిరుమల్ రెడ్డి, ముత్యాల కనకయ్య, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ స్వామి, రజనికాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వంగ దుర్గారెడ్డి, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం రాత్రి సీనియర్ జర్నలిస్ట్ మన్నె వెంకటేష్ సోదరుడి వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను వారి ఇంటికి వెళ్లి నరేష్ కుమార్ -రుచిత లను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్మెన్ మంజుల రాజానర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల సాయిరాం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్స్ శ్రీనివాస్ యాదవ్, సుందర్, అరవింద్ రెడ్డి, యువజన నాయకులు జువ్వన్న కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలలో సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫోటోలు విస్మరించిన అధికారులు

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో అధికారులు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిల ఫోటోలు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజా ప్రతినిధులు. కార్యకర్తలు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారిక కార్యక్రమాలలో ప్రభుత్వం చేసే కార్యక్రమాల వద్ద ఏర్పాటు చేసే ఫ్లెక్సీలలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ప్రజా ప్రతినిధుల ఫోటోలను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయకపోవడం పట్ల అధికారుల తీరుపై ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. ఫోటో ప్రోటోకాల్‌ను విస్మరించిన అధికారులపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఐకేపీ ఏపీఎం బాబురావు, సొసైటీ సీఈవో బోయిని శ్రీధర్‌ల వివరణ కోరగా గతంలో మాదిరిగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని. సీఎం, మంత్రి, ఎమ్మెల్యేల ఫోటో పెట్టాలని మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదని వారు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల, దూల్మిట్ట మండలంలోని కూటిగల్, గ్రామాలలో ఐకేపీ, రేబర్తి సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ నల్ల నాగుల శ్వేతా వెంకట చారి, వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ నాగిళ్ల తిరుపతిరెడ్డిలతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి. అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, మద్దూరు, దూల్మిట్ట, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, ఏఎంసీ డైరెక్టర్లు భాను ప్రకాష్, శ్రీనివాస్, కుమార్, ఏపీఎం బాబురావు, సొసైటీ సీఈఓ బోయిని శ్రీధర్, సిసి ప్రేమలత, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపేట జిల్లా గెస్ట్ లెక్చరర్ల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా గెస్ట్ లెక్చరర్ల కార్యనిర్వాహక కమిటీని ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సంఘ నేతలు ఆర్ నాగేశ్వరరావు, పిన్నోజి నరేశ్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అధ్యక్షులుగా రాగుల నర్సింలు, ఉపాధ్యక్షులుగా ఆర్. ఇందిరా, కోశాధికారిగా ఎండీ. అన్వర్, ప్రధాన కార్యదర్శిగా తరిగొప్పుల ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగోజు ఆంజనేయులు, పి. ప్రభాకర్, కె. నరేశ్, తిరుపతి, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎగవేతకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా



నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రమైన ములుగు రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. ఈ నిరసనలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, మాజీ జెడ్పీటీసీ అర్జున్ గౌడ్, మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు లింగారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ కొమ్ము నవీన్ కుమార్, రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, హరిబాబు, నాయకులు కర్ణకార్ రెడ్డి, నగేష్, శేఖర్ చంద్రశేఖర్, కనకేష్, కర్ణకర్, శ్రీశైలం, రాజు, శ్రీనివాస్, స్వామి, సీనియర్ నాయకులు అన్ని గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సత్తా చాటాలి
- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డితో కలిసి శ్రీ పెద్దమ్మతల్లి క్షేత్రంలో ప్రత్యేక పూజలు
- నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-వర్గల్: కష్టపడి పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని మెదక్ పార్లమెంట్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖాల్సాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సారెడ్డితో కలిసి శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు, చల్లని చూపు సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయగా, సీఎం ప్రత్యేక కృషితో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రలు పన్నుతుండగా, ప్రజల సంపూర్ణ ఆశీస్సులు, వారి అండతో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక, సాహసోపేత నిర్ణయాలతో ముందుకెళుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కష్టపడిన పార్టీ కార్యకర్తలకే నామినేటెడ్ పోస్టుల భర్తీలో సీఎం ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీరామ నర్సింలు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెల్ల మల్లేశం, మాజీ ఎంపీపీలు మోహన్, విద్యా కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గొడుగు జనార్ధన్, నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జింక మల్లేశం, పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమే

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అనునిత్యం పీడిత, తాడిత ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా సీపీఐ(ఎం) మాత్రమేనని సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అన్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్ శాఖ మహాసభ కామ్రేడ్ చెప్యాల బాలమణి అధ్యక్షతన జరిగిన మహాసభకి ముఖ్య అతిథిగా కాముని గోపాలస్వామి హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేదల కడుపు కొడుతుందని వాటిని తిరిగి ప్రభుత్వం అధీనంలోకి తీసుకోవాలని పోరాడుతున్నది ఏకైక సీపీఐ(ఎం) అని అన్నారు. కార్మిక హక్కులను కాలరాసే విధంగా 29 రకాల చట్టాలను రద్దుచేసి నేడు పెట్టుబడిదారులకు లాభం చేయాలని కుట్రపన్నిందని దాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. కార్మిక చట్టాల సాధన కోసం పోరాడుతుందన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్యల చీలికలు తెస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తుందని, ఆ ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించి పూర్తి మెజార్టీ రాకుండా నివారించ గలిగామన్నారు. రాబోయే కాలంలో బీజేపీని పూర్తిస్థాయిలో నివారించేందుకు అవసరమైన ప్రజా సాధిక శక్తులను కలిపి ప్రజా పోరాటాల ద్వారా ఇంటికి సాగనంపుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకి మాయమాటలు చెప్పి పది నెలలు పూర్తి కావస్తున్నా నేటికి వాటిని అమలు చేసే దాంట్లో మీనమేషాలు వేస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసి తిరిగి రుణాలు అందిస్తామని నమ్మబలికి కేవలం 40 శాతం మందికి రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేసి తిరిగిలోన్లు ఇచ్చారరన్నారు. వాటికి 40 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది కేవలం 18 వేల కోట్లు మాత్రమేనన్నారు. అందరికీ రుణమాఫీ ఎలా సాధ్యమవుతుందన్నారు. రైతు భరోసా పేరుతోనే ప్రతి పంటకు



7500 చొప్పున రెండు పంటలకు పదిహేను వేల రూపాయల అందిస్తామని ఇప్పటివరకు రైతు భరోసాకు సంబంధించిన్న విధివిధానాలు ప్రకటించకపోవడం రైతులను మోసగించడమే తప్ప మరోటి కాదన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. మహిళలకు రూ.2500లు ప్రతినెల ఇస్తామని నమ్మవలసి నేటికీ ఇవ్వకపోవడం మహిళా లోకాన్ని కించపరచడమేనని వారు ఏద్దవ చేశారు. రాబోయే కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా తిరిగి కొండం సంజీవ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్, శాఖ నాయకులు ఉమామహేశ్వరి, అర్చన, క్రాంతి, బాలు, నరసింహులు, భరత్ పాల్గొన్నారు.

కార్మిక, కర్షక, నిరుపేదలకు అండగా నిలిచేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్



నవతెలంగాణ-చేర్యాల

కార్మిక, కర్షక, నిరుపేదలకు అండగా నిలిచేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అన్నారు. చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం)గ్రామ మహాసభ పోరండ్ల భాస్కర్ అధ్యక్షతన జరిగింది. మహాసభకు శశిధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విమర్శించారు.కార్మిక, కర్షక, నిరుపేదలకు అండగా నిలిచేది ఎర్రజెండా నేనని, ఎర్రజెండా నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేడు దేశం లో తమ రెక్కల కష్టంతో చెమటోడ్చి సంపదను సృష్టించే కార్మిక, కర్షక, నిరుపేదలు అడుగడుగునా దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేటీకరణ, కార్పొరేట్ విధానాలను అనుసరిస్తూ దోపిడీదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో హక్కులను కాలరాస్తున్నాయని, దీన్ని వ్యతిరేకిస్తూ కార్మిక, కర్షక, నిరుపేదలకు అండగా నిలిచేది ఒక్కటే ఎర్రజెండా సీపీఐ(ఎం) పార్టీయేనని తెలిపారు. ఆకునూరు గ్రామంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పార్టీ కార్యకర్తలు గ్రామంలో ఐక్యంగా ఉండి ప్రజల మద్దతుతో పోరాడి సమస్యలను పరిష్కరించుకోవలన్నారు.మహాసభలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గా దొండకాయల సంపత్, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జిగా పోరండ్ల భాస్కర్‌ను ఎన్నుకున్నారు. మహాసభలో మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యుడు బోయిని మల్లేశం, మండల కమిటీ సభ్యులు స్వర్గం శ్రీకాంత్, మాద ఐలయ్య, కోడెల కనకయ్య, పోషమైన రాజయ్య , కడారి మల్లయ్య, మాద మల్లయ్య నరేష్, చిన్న సంపత్, చిగుళ్ల చంద్రయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల నుంచి తరిగొప్పులకు, ముస్త్యాల నుంచి హుస్నాబాద్ వరకు డబుల్ బీటీ రోడ్డు వేయాలని. సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గాగిల్లాపూర్, నర్సాయపల్లి గ్రామాలలో జరిగిన సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సంవత్సరాల కాలంగ చేర్యాల నుంచి వల్లంపట్ల మీదుగా తరిగొప్పుల వరకు హుస్నాబాద్ నుంచి వల్లంపట్ల మద్దూరు మీదుగా ముస్త్యాల నుంచి చేర్యాల వరకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు జరుగుతాయన్నారు. బీటీ రోడ్లు వెడల్పుగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాలు జరిగి ఇప్పటికే చాలామంది చనిపోయారని వాహనాలు చెడిపోయి ఆర్థికంగా నష్టపోయారని ఈ విషయంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకమార్లు విన్నవించినా, పాలకులు అధికారులు పట్టించుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి సింగిల్ బీటీ రోడ్డును డబల్ బీటీ రోడ్డుగా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, బెజాడి మల్లారెడ్డి, సుంకోజు ప్రశాంత్, నాయకులు ఇట్టమైన కిష్టయ్య, కనకయ్య, బాల సిద్దులు, నర్సిరెడ్డి, పరశురాములు, అంజయ్య, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



- రైతుబంధు పై మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్‌లో రైతులందరికీ రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెర వేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేశారని ఆరోపించారు. రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని మండిపడ్డారు. యాసంగి పెట్టుబడి సాగుకు రైతుబంధు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతుబంధు కోసం రైతులు వేయి కండ్లతో ఎదురు చూస్తురన్నారని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని కాలయాపన చేస్తున్నట్లు మండిపడ్డారు. రెతులు, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నట్లు చెప్పారు. ఎకరాకు రూ.5000 నుంచి రూ.7500ల పెట్టుబడి సహాయం అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసున్నట్లు మండిపడ్డారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. రైతులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాధించదని స్పష్టం చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, జెడ్పీటీసీ రామచంద్రం, మాజీ సర్పంచులు అచ్చం గారి భాస్కర్, దుద్దెడ రాములు గౌడ్, గడ్డం ప్రసాద్, ఎంపీటీసీలు కృష్ణ యాదవ్, గోలి నరేందర్, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, స్వామి, గ్రామ అధ్యక్షులు అజయ్ రెడ్డి, గ్యార మల్లేశం, కటకం ప్రవీణ్ చారి, పత్తి బాబు పీఏసీఎస్ డైరెక్టర్ కమ్మరి బాలరాజ్ , కార్యకర్తలు నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, బాపురెడ్డి, సాయిని మహేష్, కృష్ణ గౌడ్, పత్తి రమేష్, సంతోష్, సాయి, పత్తి ఆంజనేయులు, బింగి లక్ష్మణ్, రాళ్ల బండి బాలకృష్ణ, పరశురాములు, దండు భరత్, శీను, గణేష్, కరుణాకర్, నర్సింలు, మల్లేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

పాఠశాలల పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్
- సర్వీసు రూల్స్ పై అవగాహన ఉండాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణలో నూతన ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎస్సీ-2024 నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, లీవ్ రూల్స్‌పై అవగాహన సదస్సును ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఆకాంక్షలతో నిబద్ధతగల ఉపాధ్యాయ వృత్తిలోకి ఎక్కువమంది యువకులు రావడం స్వాగతించే అంశమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం 60 శాతం ప్రైవేటుపరమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక సవాళ్లను ఎదుర్కొని, పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పరిరక్షణలో టీఎస్ యుటిఎఫ్ అనేక సూచనలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న టీఎస్ యుటిఎఫ్‌లో మీరందరూ సభ్యులు కావడం అభినందనీయమన్నారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆన్లైన్‌లో నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొండపాక మండల విద్యాధికారి పి. శ్రీనివాస్ రెడ్డి నూతన ఉపాధ్యాయుల బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ వలీ అహ్మద్, తప్పెట్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చిర్రా యాదగిరి, బందారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రామచంద్రం, జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, జిల్లా కార్యదర్శులు ఏం.రవీందర్, టి.శివలింగం, జిల్లా పూర్వ అధ్యక్షులు పి.నగేష్, జిల్లా కమిటీ సభ్యులు జి . ప్రవీణ్ కుమార్, బి.శివుడు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే రైతు సంక్షేమం

- రైతులకు కావల్సిన నీళ్లు ఇచ్చాం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్ హయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వలేదని, పంటలకు కావల్సిన నీళ్లు, 24 గంటల విద్యుత్, పెట్టుబడి సాయం అందించామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఆదివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేతతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో 14వ స్థానంలో ఉంటే తమ ప్రభుత్వ హయాంలో ధాన్యం ఉత్పత్తిల్లో దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని, ఇది కేవలం రైతుల కృషి మాత్రమేనని తెలిపారు. చేర్యాల ప్రాంతంలో ఎక్కడ కూడ ఖాళీ స్థలం కనబడడం లేదని, రెండు పంటలు పుష్కలంగా పండించాలని రైతులు అనుకుంటున్నారన్నారు. తపస్‌పల్లి రిజర్వాయర్ నుంచి కచ్చితంగా నీళ్లు వచ్చినట్లయితే రెండు పంటలు కూడా పండిస్తారని, ఇంకా కొన్ని చెరువులు నిండలేదని వాటిని కూడా నింపేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం అమ్మిన రెండు మూడు రోజుల్లో వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రభుత్వం అంటుందని దొడ్డు వడ్లకు కూడా వస్తే బాగుంటుందని రైతులు కోరుతున్నారని, ఈ సమస్యను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. రైతులు తమ దృష్టికి తీసుకవచ్చిన కొన్ని అంశాలు ఎమ్మెల్యేగా ప్రభుత్వం ముందుకి తీసుకెళ్తామని, కొంత మందికి రుణమాఫీకి ఇంకా కాలేదని, రుణమాఫీ చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతు భరోసా వచ్చేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, ఏపీఎం ప్రకాశం, మాజీ ఎంపీపీ కరుణాకర్, మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి, రైతులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు భరోసాను అమలు చేయాలని సీఎం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-దుబ్బాక

అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు భరోసా ను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ హామీల్ని నిలబెట్టుకోకపోవడమే కాకుండా తెలంగాణ రైతులని మోసం చేసిందన్నారు. .రూ.2 లక్షల రుణమాఫీ సైతం అందరికీ చేయలేదని విమర్శించారు. రైతులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు ఇల్లెందుల శ్రీనివాస్, ఆస యాదగిరి,నాయకులు ఆస స్వామి, బండి రాజు,పల్లె రామస్వామి గౌడ్, గన్నె భూమిరెడ్డి, వేముల మల్లేశం గౌడ్, పడాల నరేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బాణాల శ్రీనివాస్, సంజీవరెడ్డి, నిఖిల్ రెడ్డి, పర్స దేవరాజు, ఖలీల్,దేవుని రాజు, బోసు,పలువురు రైతులు పాల్గొన్నారు.

మాలల మహాపాదయాత్రకు తరలిరావాలి

- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ



నవతెలంగాణ-చేర్యాల

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 25 న భద్రాచలం నుంచి ప్రారంభమయ్యే మాల మహానాడు పాదయాత్రకు మాలలు వేలాదిగా తరలి రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతి, దళితుల ఐక్యత కోసం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల భవిష్యత్తు రక్షణ ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వేలాది కిలోమీటర్ల పాదయాత్రకు నడుం బిగించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్టరాజు , పుట్ట మల్లికార్జున్, కల్లాటి పృథ్వీరాజ్, డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పాకనాటి భాస్కర్, పుట్ట ఐలయ్య, మద్దూరి కనకయ్య, కొలుపుల శ్రీనివాస్, బుట్టి శ్రీనివాస్, బడుగు అనిల్ అనిమల్ శేఖర్, పుట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 29ను రద్దు చేయాలి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు న్యాయం చేయాలి
- ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

నవతెలంగాణ-చేర్యాల

రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు 1 రీ నోటిఫికేషన్ లో భాగంగా తెచ్చిన జీవో 29 ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి రవి డిమాండ్ చేశారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీ,బీసీ లు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చిన ఓపెన్ క్యాటగిరిలో కలపకుండా రిజర్వేషన్ కేటగిరీలో కలిపి మరో బీసీ, ఎస్సీ, ఎస్టీ కి అవకాశం లేకుండా మోసం చేస్తూ అగ్రవర్ణాల వారికి అవకాశం కల్పిస్తున్న జీవో 29 వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.జీవో 29 ని రద్దు చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుత నిరసనల దీక్షలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడాన్ని అగ్రవర్ణ ఆధిపత్య కులాలకు అనుకూలంగా తీసుకువచ్చిన జీవో 29 ని రద్దుచేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలను కాపాడాలన్నారు.

పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమావేశం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1972-75 బీఎస్సీ ఎంపీసీ బ్యాచ్ విద్యార్థుల స్వర్ణోత్సవ సమావేశం ఆదివారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డిని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శాలువా కప్పి సత్కరించారు. సుమారు 50 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారందరూ తమ అనుభూతులను పంచుకున్నారు. ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రథమ అధ్యక్షులు నందిని సిధారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఎం. నాగభూషణం, బిజెపి నాయకులు వంగ రామచంద్రా రెడ్డి, విహెచ్ పీ తెలంగాణ పూర్వ ఆర్గనైజర్ గాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కొమురవెల్లి అంజయ్య, జయసూర్య , నరసింహ చారి, గౌరయ్య, కాపర్తి లక్ష్మీనారాయణ, విజయకుమార్, తిరుపతిరెడ్డి, అంబయ్య, వాసుదేవరావు, రామచంద్రమూర్తి, పి. లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రావు, నరసింహారెడ్డి, వంగ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కళాశాలలో విద్యార్థి దశ అనుభవాలను పునశ్చరణ చేసుకున్నారు.

అయ్యప్పల మహా పాదయాత్ర ప్రారంభం

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట కేంద్రం నుంచి అయ్యప్పల మహాపాదయాత్ర అంగరంగ వైభవంగా ఆదివారం సాయంత్రం ప్రారంభమైంది. కోటిలింగేశ్వర దేవాలయం ఆవరణలో స్వాములు అయ్యప్ప స్వామికి విశేష పూజలు చేశారు. అయ్యప్ప గురుస్వాములు రాజు , మధుసూదన్ రెడ్డి, నాగరాజు , యాదవ రెడ్డిరెడ్డి , దుర్గా రెడ్డి స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని యాత్రను ప్రారంభం చేశారు. సిరిసిల్ల , కరీంనగర్, జగిత్యాల, హుస్నాబాద్ తదితర ప్రాంతాల నుంచి అయ్యప్పలు యాత్రలో చేరారు. పాదయాత్ర మెదక్ రోడ్, నర్సాపూర్ చౌరస్తాల మీదుగా సాగింది. దారి పొడుగున భక్తులు మంగళ హారతులతో అయ్యప్ప పాదయాత్రికులకు స్వాగతం పలికారు. బంధుమిత్రులు , అయ్యప్ప భక్తులు ఉత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. అయ్యప్పల పాదయాత్ర తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక, తమిళనాడుల, కేరళ మీదుగా శబరిమలైకి చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. సుమారు 1440 కిలోమీటర్ల పాదయాత్ర జరుగుతుందన్నారు. లోక కళ్యాణం కోసం ఈ సాహస యాత్రను అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో చేస్తున్నట్లు ప్రకటించారు.